నాగర్‌కర్నూలు డివిజన్

✦ నాగర్‌కర్నూల్ ✦ బిజినేపల్లి ✦ తాడూర్ ✦ తిమ్మాజిపేట ✦ తెల్కపల్లి

ఆర్‌బిసి విద్యార్థులతో ఎన్‌ఆర్‌ఐ మైరెడ్డి రవిప్రకాశ్‌రెడ్డి

ఆర్‌బిసిని సందర్శించిన ఎన్‌ఆర్‌ఐ బృందం

నాగర్‌కర్నూలు టౌన్, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త): నాగర్‌కర్నూలు మండలం మంతటి లోని దేవానందనగర్‌లో నిర్వహిస్తున్న ఆర్‌బిసి కేంద్రాన్ని పాలమూరు ఎన్‌ఆర్‌ఐ ఫోరం బృందం సభ్యులు సందర్శించారు. ఫోరం సభ్యులు మైరెడ్డి రవిప్రకాశ్‌రెడ్డిల ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు రెండేళ్ళుగా ఈ ఆర్‌బిసి కేంద్రం గురించి తెలుసన్నారు. ఎంతో మంది బాలకార్మికుల జీవితాలను బాగుపరుస్తున్న తీరును చూసి ఆయన అభినందించారు. ఈ ఆర్‌బిసి కేంద్రం అభివృద్ధికి, విద్యార్థులను చైతన్య పరుస్తున్న ఎన్‌విసి ట్రస్ట్ నిర్వాహకులు ఈర్ల వెంకటయ్యను వారు అభినందించారు. ఎన్‌ఆర్‌ఐ ఫోరం ద్వారా ఆర్‌బిసి విద్యార్థులకు కావల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తామన్నారు. ఇందులో భాగంగానే ఒక బోరును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్‌ఆర్‌ఐ ఫోరం ద్వారా ఎస్‌ఎన్‌వి ట్రస్ట్‌కు తగిన విధంగా చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరహరి, శ్రీనివాస్, ఎం.ఎస్.వెంకటేష్, దివాకర్, ఈర్ల వెంకటయ్య వున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ

నాగర్‌కర్నూలు, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త): నాగర్‌కర్నూలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించబడిన సీతారామమ్మ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపిడిఓ హనుమప్రసాద్ స్థానంలో నియమించారు. హైదరాబాద్ సెక్రటేరియట్‌లో పనిచేస్తున్న ఈమెను ఇక్కడికి బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి

EENADU

పాలమూరు ఎన్‌ఆర్‌ఐల ఫోరం

టి.డి.గుట్ట (మహబూబ్‌నగర్), ఫిబ్రవరి 20 (న్యూస్‌టుడే): జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని ముందుగా విద్యారంగ అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు పాలమూరు ఎన్‌ఆర్‌ఐల ఫోరం ప్రతినిధులు మేరెడ్డి రవి ప్రకాష్, విమల, రామచంద్రు పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ కళాభవన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ ఫోరంలో జిల్లాకు చెందిన దాదాపు 200 మంది ఎన్‌ఆర్‌ఐలు ఉన్నారని, వారందరి సహకారంతో విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆర్బీసీలలో చదివే 50 మంది విద్యార్థులకు (ఐదు నుంచి పదో తరగతి పూర్తయ్యే వరకు) తమ సంస్థ ఆధ్వర్యంలో సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సమితులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా సమస్యలు, పరిష్కార మార్గాలు అంశంపై జయప్రకాశ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 25న సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు.

బర్డ్‌ఫ్లూ భయం వద్దు
"కోడి మాంసం మరియు కోడి గుడ్లను తినండి. ఆరోగ్యంగా ఉండండి"
వార్తల్లో ఎదువంటి వాస్తవం లేనందున ఏ విధమైన భయానికి లోనుకావద్దని మరియు నేటి వరకు గుడ్లు, కోడిమాంసం ఎలా వినియోగిస్తున్నారో అదే విధంగా కొనసాగించాల్సిందిగా కోరుతున్నాము.
★ మా వద్ద వివాహాది శుభ కార్యములకు, ఆర్డర్ చేసుకొనే వారికి తక్కువ ధరకే చికెన్ లభించును.
కె.లింగారెడ్డి
రవి చికెన్ సెంటర్
నాగర్ శ్రీరాములు విగ్రహం ఎదుట
మహబూబ్ నగర్ సెల్ నం: 9440811774